RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 23 పేజీలు - 08 ఆదివారం 21 డిసెంబర్ 2025

## ఉపాధిహామీకి వ్యతిరేరంగా కాంగ్రెస్ ఆందోళన

### - గాంధీ విగ్రహం ముందు ధర్నా


**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 20:** ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ నగరంలో కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ ఎంజీ రోడ్‌లో పీసీసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసనలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, జూపల్లి కృష్ణారావు, వివేక్, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్, వీహెచ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గాంధీ కుటుంబం పేరు చెబితే భాజపా నేతల గుండెల్లో రైళ్లు పరుగెడతాయన్నారు. గాడ్సేని పూజించే వారు కాబట్టే గాంధీ పేరు తొలగించారని మండిపడ్డారు. గాంధీ కుటుంబాన్ని ధైర్యంగా ఎదుర్కొనే ధైర్యం మోదీ, అమిత్‌షాకు లేదు. గాంధీ పేరు చిరస్మరణీయం. ప్రజలకు 100 రోజుల ఉపాధి కోసం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. 2014లో అధికారంలోకి వచ్చిన భాజపా ఈ పథకానికి నిధుల కోత పెడుతూ వస్తోంది. జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించడం అప్రజాస్వామికం. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు భాజపా తెర లేపింది. సోనియా గాంధీ కుటుంబంపై కక్ష పూరితంగా కేసులు పెడుతున్నారు.

లౌకికవాద దేశంలో మోదీ, అమిత్ షా పప్పులు ఉడకవు. కులాలు, మతాల పేరిట రాజకీయం చేసేవారికి గుణపాఠం తప్పదు.

## హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 20:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ మిగతా2లో...



## పశ్చిమబెంగాల్లో మహా జంగిల్ రాజ్

### చొరబాటుదారులకు అండగా మమత

### విరుచుకు పడ్డ ప్రధాని మోడీ

**తొలి అక్షరం/కోల్‌కతా, 20:** తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారం మిగతా2లో...

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

### ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్

### ఆజ్మీర్ దర్గాకు సిఎం ఛాదర్ సమర్పణ

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 20:** ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా మిగతా2లో...



# ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే...



### కెసిఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు

### తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 20:** ప్రస్తుత పంచాయితీ ఫలితాలు చూశాక, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదు.. పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ఐదు నిమిషాలకే మాట మార్చారు అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేసీఆర్ కాలు బయట పెట్టకపోయినా గులాబీ సైనికులు అద్భుతంగా పోరాడారు, ప్రభుత్వం భయపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ అన్నారు. తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు. కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని మిగతా2లో...

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

### - కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 20:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఈ పథకాన్ని నీరుగార్చేందుకు మోదీ ప్రభుత్వం దశాబ్దకాలంగా అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఇటీవల ఈ చట్టంలో ఏకపక్షంగా మార్పులు చేయడంతోపాటు దేశంలో కోట్లాదిమంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసిందని మండిపడ్డారు. ఈ మేరకు సోనియా మిగతా2లో...



2లో

## విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

### జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే

### లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది

### తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 20:** పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల మిగతా2లో...

## కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

### నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ

### ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం

### మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 20:** తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల మిగతా2లో...

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

### అప్రమత్తంగా ఉండాల్సిందే

### ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 20:** ఏపీకే ఫైల్స్, ఓటీపీ, బ్యాంక్ ట్రాన్సిషన్ పై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బయట రాష్ట్రాల్లో ఉండి నిందితులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వేరొక స్టేట్స్ లో ఉన్న నిందితుల్ని గుర్తించడం, డబ్బును రికవరీ చేయడం కష్టంగా మారింది. మిగతా2లో...

# పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

### 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 20:** పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనం మిగతా2లో...

# పశ్చిమబెంగాల్లో మహా జంగిల్ రాజ్

**(మొదటి పేజీ తరువాయి)**

నాడు జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు. 'వాళ్లు బీజేపీని ఎంత గట్టిగానైనా వ్యతిరేకించనీయండి. కానీ పశ్చిమబెంగాల్ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో నాకయితే అర్థం కావడం లేదు. మీరు మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల సంతోషాన్ని అడ్డుకోకండి. ప్రజల హక్కులను కాలరాయకండి. వారి కలలను చెల్లాచెదురు చేసే పాపానికి ఒడికట్టకండి. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వమని పశ్చిమబెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను' అని మోదీ విజ్ఞప్తి చేశారు. కాగా, వాతావరణ ప్రతికూలత కారణంగా మోదీ హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లిపోయారు. పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. వీటిలో రూ.3,200 కోట్లతో నిర్మించనున్న రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు కోల్‌కతాను సిలిగురితో అనుసంధానిస్తూ సుమారు రెండు గంటల ప్రయాణ సమయం ఆదా చేస్తాయని పీఎంఓ తెలిపింది. ఈ ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం కావడంతో పాటు పర్యాటకం కూడా పెరుగుతుందని పేర్కొంది.

# ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే...

**(మొదటి పేజీ తరువాయి)**

వివరించారు. బీఆర్‌ఎస్ హయాంలో ఫైనాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే.. మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్‌ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిండని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్‌ఎస్ సర్పంచ్‌లతో అన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్‌ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని అన్నారు.తాండూరు నియోజకవర్గం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని సన్మానించారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ప్రోగ్రెస్ ఉండదు.. రెండేళ్లు మనకు కష్టాలు తప్పవు అని సెటైర్లు వేశారు. అయితే, కారు గుర్తు ఉండి, కేసీఆర్ గుర్తుకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అని కేటీఆర్ తెలిపారు. రెండేళ్లు బీఆర్‌ఎస్ కు పరీక్ష కాలం.. కాంగ్రెస్ వాళ్లు ఏమైనా అంటే తలదించుకుని వెళ్లండి, రెండు అడుగులు వెనక్కు వెళ్లండి అని సూచించారు. పంచాయతీలకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వస్తాయి, ఎవరి ప్రమేయం ఉండదన్నారు. బీఆర్‌ఎస్ సర్పంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు.. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇలా అన్నింటి జాబితా పంచాయతీల్లో పెట్టాల్సిందే.. సర్పంచులు, పంచాయతీల చేతిలోనే ఉంటుంది.. నిధులు రావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తున్నారు.. కాంగ్రెస్ చేతిలో మోసపోని వారంటూ ఎవరూ లేరు, అందరూ బాధపడుతున్నారు.. జనవరి, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు వస్తాయని అంటున్నారు.. ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.. గ్రామీణ ప్రాంతాల వారికి మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు అప్పగించండి అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

# కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

**(మొదటి పేజీ తరువాయి)**

అంశంపై పోరుకు బీఆర్‌ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్‌ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్‌ఎస్‌ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. బీఆర్‌ఎస్‌ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్‌ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్‌ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్‌ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

**ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం**

**ఆధారాలు రాబల్లే యత్నాల్లో అధికారులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 20 :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది. ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టనున్నారు.వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే




అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

**(మొదటి పేజీ తరువాయి)**

వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది.

మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి.

ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది.
3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు.
అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

**(మొదటి పేజీ తరువాయి)**

గాంధీ ఓ వీడియో మెసేజ్ రిలీజ్ చేశారు.సరిగ్గా 20 ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటు ఏకాభిప్రాయంతో ఆమోదించిన విషయాన్ని సోనియా గాంధీ గుర్తుచేశారు. అదో విప్లవాత్మకమైన అడుగు అని.. అత్యంత పేదలు, అణగారినవారి జీవితాలకు ఆ పథకం ఉపాధి మార్గంగా నిలిచిందన్నారు. వలసలు ఆగిపోవడమే కాకుండా, ఉపాధికి హామీ దక్కిందన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు.గడిచిన 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం.. మహాత్ముడి పేరును తొలగించడమేగాక పథకం స్వరూపాన్నే మార్చిందని సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎలాంటి చర్చ లేకుండా, ఎవరినీ సంప్రదించకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాన్ని మార్చివేయడం దారుణమని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

# విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

**తొలి అక్షరం/విశాఖపట్నం,డిసెంబర్ 20:** భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ విశాఖపట్నంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. వాజ్‌పేయ్ దార్శనికతను కొనియాడారు.

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ సైబర్ మోసాల కారణంగా హైదరాబాద్ ప్రజలు రోజుకు కోటి రూపాయలు నష్టపోతున్నారు. అలానే సైబర్ నేరగాళ్లు రెండు విధాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. ఒకటి పెట్టుబడి పేరుతో మోసం చేస్తున్నారు.... రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ తో ఎక్కువగా వృద్ధులు, రిటైడ్ ఉద్యోగులు మోసపోతున్నారు. ప్రజలు సైబర్ కేటుగాళ్లు, వాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద కాల్స్ వస్తే 1930 కి లేదా 100 కి కాల్ చేయాలన్నారు. రాబోయే పండుగలు సంక్రాంతి, క్రిస్మస్ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఇక మధుర నగర్‌లో ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరలో చర్యలు కూడా తీసుకుంటాం. మధుర నగర్ పోలీస్ స్టేషన్ ను త్వరలోనే ప్రజలకి అనువుగా అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తాం' అని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పై కూడా సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తామని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అన్ని వివరాలు సేకరిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి సిట్ కార్యాలయం విషయంలో ఆలోచన చేస్తున్నామని, ప్రస్తుతం జూబ్లీహిల్స్ పీఎస్ లోనే ఫోన్ ట్యాపింగ్ సంబంధించి విచారణ సాగుతుందని తెలిపారు. మరోవైపు ఐ బొమ్మ రవి కేసు గురించి అడిషనల్ సీపీ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడించారు. 'ఐ బొమ్మ రవి విచారణ జరుగుతుంది. సమాధానాలు చేప్పడంలేదని బయట ఊహాగానాలు వస్తున్నాయి. మా స్టైల్ లో మేము విచారణ చేస్తున్నాము. అతని నుండి సమాధానాలు రాబడుతున్నాం' అని ఆయన వెల్లడించారు.

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

**(మొదటి పేజీ తరువాయి)**

భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, గతంలో సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

**(మొదటి పేజీ తరువాయి)**

జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని.. ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే కాదని, వాస్తవిక ఫలితాలు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

# హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి

**(మొదటి పేజీ తరువాయి)**

సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సర్వోవర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం రాజ్‌భవన్‌కి వెళ్లి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఆదివారం ఉదయం శ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేరుగా ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**ఈ నెల 21న జాతీయ లోక్ అదాలత్‌జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం కక్షిదారులు ఈరోజు, రేపు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కేసులలో ఉన్న వారికి స్థానిక ఎస్ ఐ ప్రమోద్ కుమార్ విజ్ఞప్తి**




పెద్దవంగర 20 తొలి అక్షరం: పెద్దవంగర మండలం లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు, రేపు జరిగే జాతీయ లోక్ అదాలత్ కమీషనరేట్ వ్యాప్తంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న మద్యం తాగి వాహనాలు నడుపుతూ, మరియు ల్యాండ్ సంబందించిన కేసులు, చీటింగ్ కేసులు, క్షణికవేశం లో కొట్టుకున్న కేసులు, ఆక్సిడెంట్ కేసులు మరియు ఇతర కేసులు,ఇట్టి కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని పోలీస్ వారి తరుపున తెలపడం జరిగింది

## ఆదర్శ సర్పంచ్ వార్డు మెంబర్లతో గ్రామ అభివృద్ధి సాధ్యం నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపెల్లి హుస్సేన్



పెద్దవంగర డిసెంబర్ 20 తొలి అక్షరం: మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఇటీవల జరిగిన సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల ఎలక్షన్ లో గెలుపొందిన హ్యూమన్ రైట్స్ టీం పెద్దవంగర మండలం వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన మండల హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి వార్డు సభ్యులు బొడ్లాడా గ్రామం సర్పంచ్ గా గెలుపొందిన వెంకన్న, మదూరు సర్పంచ్ గా గెలుపొందిన బంగారు రమేష్ లకు ఈరోజు తొర్రూర్ డివిజన్ కేంద్రంలో విశ్రాంతిభవనం నందు హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ తో పాటు టీం సభ్యులతో కలిసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా వార్డు మెంబర్లుగా ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని కాపాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా హ్యూమన్ రైట్స్ లో పనిచేస్తూ సేవా కార్యక్రమాలు చేసి గెలుపొందిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్. వీరస్వామి, యాకయ్య, నరేష్. శ్రీకాంత్. శ్రీను. రామ్మూర్తి. వెంకన్న. రమేష్. తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ నాలుగవ జిల్లా మహాసభలు

**తరలివచ్చిన ఏన్కూర్ మండల పాత్రికేయులు**

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**






తొలి అక్షరం/ఏన్కూర్. డిసెంబర్ 20: ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఒటిజెఖీ) నాలుగవ జిల్లా మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలకు ఏన్కూర్ మండలం నుండి వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 20 మంది పాత్రికేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చా వేదికలో జిల్లా వ్యాప్తంగా విలేకరులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా అర్హులైన విలేకరులందరికీ తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇళ్ల స్థలాల కేటాయింపును త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. వీటితో పాటు పాత్రికేయుల కుటుంబ సభ్యులకు విద్యా సంస్థల ఫీజుల్లో రాయితీ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య ఖర్చుల మినహాయింపు వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. మహాసభల వేదిక నుండి ప్రతినిధులు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఫోన్ ద్వారా మాట్లాడి జర్నలిస్టుల గోడును వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, పాత్రికేయుల సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని, త్వరలోనే కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీకి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండల విలేకరులతో పాటు జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్ అశోక్ తల్లిదండ్రులకు నివాళులర్పించిన డేవిడ్ కడియం



తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 20:డాక్టర్ నకిరేకంటి అశోక్ తల్లి మరణించి దశదిన కర్మకు అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదని డేవిడ్ కడియం దంపతులు డేవిడ్ కడియం. విజయ ఎలిజబెత్. వచ్చి డాక్టర్ అశోక్ తల్లిదండ్రుల ఫోటోలకు పూలమాలవేసి నివాళులర్పించారు డాక్టర్ అశోక్ ను పరామర్శించి తల్లి తండ్రి కోల్పోయిన అశోక్ వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రానున్న రోజులలో ధైర్యంతో ముందుకు పోవాలని అన్ని విధాలా మేము ఉంటామని ధైర్యం చెప్పారు ఎప్పటికప్పుడు ధైర్యం చెప్పి ఇప్పటివరకు అండగా ఉంటున్నందుకు సొంత కుటుంబ సభ్యులుగా ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశం చేస్తూ ముందుకు నడుపుతున్నారని వారి బాటలో నడవడం గొప్ప విషయం అని తన కుటుంబ సభ్యులు తెలియజేశారు

# తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో గణిత ప్రతిభ పోటీలు

- మండల విద్యాశాఖ అధికారి బి,రవికుమార్



తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 20: వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నెక్కొండ మండల టి ఎం ఎఫ్ నెక్కొండ మండలశాఖ గణిత ప్రతిభ పోటీలను నెక్కొండ పాఠశాలలో నిర్వహించ దం జరిగింది.ఇట్టి కార్యక్రమా ల్లో పరీక్ష పత్రంను మండల విద్యాధికారి బి రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించబడి ండి.ఈ ప్రతివపాటవా పోటీలలో మొదటి బహుమతి టి ఎస్ ఆర్ ఎస్ పాఠశాలకు చెందినటువంటి ఏ లక్ష్మీ ప్రణతి రెండవ బహుమతి వర్షిత మూడో బహుమతి అఖిలా గెలుపొందడం జరిగింది. అదేవిధంగా జెడ్పి పాఠశాల స్థాయిలోక మొదటి బహుమతి అనుజశ్రీ ద్వితీయ బహుమతి ఆర్ సాయి చరణ్ తృతీయ బహుమతి డి లతీకలు పొందడం జరిగింది వీరికి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఏ శ్రీదేవి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో టిఎంఎఫ్ మండల అధ్యక్షుడు టీ రవీంద్రనాథ్ ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్ రెడ్డి కోశాధికారి శరత్చంద్ర జిల్లా కౌన్సిలర్ కృష్ణవేణి గణిత ఉపాధ్యాయులు కిషన్ రావు, ప్రభాకర్ దివ్య శ్రీ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

# జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం నీరు కార్చే బిల్లు తీసుకురావడం సిగ్గుచేటు

**- సిపిఎం పార్టీ నాయకులు బొడ్డుపల్లి వెంకన్న**



తొలిఅక్షరం/నెక్కొండ డిసెంబర్ 20:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ హామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును కొత్త బిల్లు తీసుకురావడం బిజెపి పార్టీకి సిగ్గుచేటు. సిపిఎం పార్టీ నాయకుడు బొడ్డుపల్లి వెంకన్న డిమాండ్ చేశాడు. ఇట్టి బిల్లును ఉపసంహరించుకోవాలి ఈ నె ల 20 తేదీల్లో సీపీఐ(ఎం) నిరసనలు అంబేద్కర్ సెంటర్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టింది. వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం చిన్న కొర్పోల్ వార్డ్ నెంబర్ గజ్జల గోపాల్ గ్రామ,గ్రామాన నిరసన తెలుపుతూ బిల్లు ప్రతులను దగ్ధం చేయాలని,దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాలకు చెందిన 30కోట్లమందికి పైగా పేదల ఉపాధిని కల్పిస్తున్న ఈ చట్టాన్ని నీరుగారుస్తున్నారు. పనిదినాలను పెంచామనే పేరుతో కూలీల సంఖ్యను భారీగా తగ్గిస్తున్నారు. ఇపుడున్న చట్టంలో 90శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సి వుండగా, దాన్ని 60శాతానికి కుదిస్తున్నారు. కోత పెడుతున్న 40శాతం నిధులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని చెప్తున్నారు. దీంతో నిధుల కొరత వున్న రాష్ట్రప్రభుత్వాలు ఈ పథకాన్ని ఎత్తివేసే ప్రమాదం ఏర్పడుతుంది.వ్యవసాయ పనులు వున్న సమయంలో ఈ బిల్లులో 60రోజుల పనిని నిషేధిస్తున్నారు. దీంతో కూలీలకు పని దొరకని స్థితి ఏర్పడుతుంది. కూలీ తగ్గుతుంది. ఈ కార్యక్రమంలో చిన్న కొర్పోల్ సిపిఎం గ్రామకమిటీ ఆధ్వర్యంలో గజ్జల చరిత,శేషమ్మ ,యాకన్న ఇతరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య



తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 20: సిపిఎం ఆధ్వర్యంలో బిల్లు ప్రతుల దగ్ధం–నిరసన మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి పథకంగా మార్చే బీజేపీ కేంద్ర ప్రభుత్వ కుట్రను గ్రామీణ పేదలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని జీ–రామ్–జీ గా పేరు మార్చి రాష్ట్రాల వాటా పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ ఆర్థిక తోడ్పాటున అందిస్తున్న ముఖ్యమైన పేదల చట్టాన్ని నేరుగారిచే విధంగా బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే ఈరోజు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా చంపుతున్నారని అన్నారు. ఈ బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సాంప్రదాయాలను తుంగలో తొక్కుతూ ఆమోదించారు. ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం కూడా ఇవ్వలేదు. సెలెక్ట్ కమిటీకి పంపాలన డిమాండ్ ను తిరస్కరించారు. ఇది పూర్తిగా నియంతృత్వ పద్ధతిలో చట్ట నిర్మాణం చేసినట్టే అన్నారు. పేదల కంచంలో మట్టి పోసి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే బిజెపి విధానాలను గ్రామీణ ప్రజలు తిరస్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగె సోములు, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,తొలుపునూరి శ్రీనివాస్, గంటపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, గుండాల ప్రసాద్,ఉప సర్పంచ్ ముక్కముల మల్లేష్,మేడి ముకుందం,అప్పం సురేందర్, బావండ్లపల్లి సత్యం,గంటెపాక శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి 50 వసంతాలు



తొలిఅక్షరం/నెక్కొండ డిసెంబర్ 20: ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా సంఘము ఆధ్వర్యంలో జరుగు గోల్డెన్ జూబ్లీ వేడుకలు. కాళోజి కళక్షేత్రం హన్మకొండ లో జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ సర్ గారు మరియు వరంగల్ అధ్యక్షులు లింగమూర్తి సర్ మన సినియర్ ఫోటో గ్రాఫర్ దోనికెన రాజేందర్ గౌడ్ ని శాలువా మెమోంట్ ల తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ కార్య వర్గ సభ్యులు సూర్యం అన్న, సినీయర్ ఫోటో గ్రాఫర్ పావని వెంకన్న ,నెక్కొండ మండలం అధ్యక్షులు బిర్రు వేణు , ఉపాధ్యక్షులు యాకాబ్రం , కోశాధికారి దేవేందర్ , అశోక్ నాగారం , రాము పాల్గొనడం జరిగింది.

## ఈనెల 23న నల్గొండకు కేటీఆర్



తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 20: ఈనెల 23వ తేదీ.. నల్లగొండ జిల్లాలో.. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులకు... మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ చే.. జరిగే సన్మాన కార్యక్రమానికి.. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో... స్థల పరిశీలన చేసి, ఏర్పాట్లకు తగు సూచనలు చేసిన.. మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు.. రమావత్ రవీంద్ర కుమార్ , నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున తదితరులు వెంట ఉన్నారు

## ఆర్థిక సహాయం అందించినమారేపల్లి మల్లారెడ్డిసర్పంచ్ కొమ్మాయిగూడెం



తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 20:కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన రేపాక బాలకృష్ణ సతీమణి రేపాక అనుష మరణించిన విషయం తెలుసుకున్న కొమ్మాయి గూడెం సర్పంచ్ మారెపల్లి మల్లారెడ్డి బాలకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల ఆర్థిక సహాయం అందించినారు

## వ్యవసాధికారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 20: రామన్నపేట రైతు వేదికలో , తహసిల్దార్,మండల పరిషత్ అధికారి,వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ ఆప్ పై (మొబైల్లో యూరియా బుకింగ్) వ్యవసాయ విస్తరణ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ పాలన అధికారులకు, ఫర్టిలైజర్ డీలర్లకు, విలేకరులకు అవగాహన కార్యక్రమము నిర్వహించినారు



## నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌కి సన్మానం

**- రిటైర్డ్ కరెంటు ఏఈ చల్లా రగోత్తం రెడ్డి**





**తొలిఅక్షరం /నెక్కొండ డిసెంబర్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జరిగినటువంటి స్థానిక సంస్థ ల ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అత్యదిక 842 ఓట్ల మెజారిటీ తో గెలుపొందిన సందర్బంగా మరియు 10వ వార్డ్ మెంబెర్ దేవానబోయిన విజేందర్ లను సన్మానించిన, ఆంజనేయ దేవస్థానం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి,ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న,లైశెట్టి వినయ్ వడ్డే సంతోష్ దుర్గాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినదైద రవీందర్







**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 20:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడైన కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా తాటికల్లు గ్రామం నందు వృద్ధ ఆశ్రమంలో కీర్తిశేషులు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం పండ్ల పంపిణీ చేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిబ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి యాదగిరి రెడ్డి నారాయణరెడ్డి యూసుఫ్ చెనగాని రాజశేఖర్ వంటపాక నక్షత్ నల్లగొండ మహేష్ సురేందర్ రెడ్డి శ్రీనివాస్ సుఖేందర్ సురేష్ అరుణ్ చింటూ జస్వంత్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనగుతుంది

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



**తొలి అక్షరం/రంగారెడ్డి, డిసెంబర్ 20:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## నిజాంపేట్‌లో శ్రీ అభయ ఆంజనేయుడి సన్నిధిలో మహా అన్నదాన మహోత్సవం

**● శనివారం భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణందాతలుగా ముందుకు వచ్చిన సుజాతసుస్మిత కుటుంబ సభ్యులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 20:** నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రసిద్ధ శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం రోజున మహా అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సుజాత, సుస్మిత దాతలుగా వ్యవహరించి భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “అభయ ఆంజనేయస్వామి ఆశీస్సులతో అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యం. ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టడమే నిజమైన సేవ” అని పేర్కొన్నారు.అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి దర్శనం చేసుకొని ప్రసాదంగా అన్నదానం స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల జైకారాలతో, సేవాభావంతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొని దాతలను అభినందించారు.

## రావిరాల ప్రగతి పథంలో నూతన శకం.. సర్పంచ్ బృందానికి ఎమ్మెల్యే మురళి నాయక్ అభినందన

**గ్రామాభివృద్ధికి నా పూర్తి సహకారం ఉంటుంది: ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ భరోసా.**

**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/నెల్లికుదురు:** నెల్లికుదురు మండలంలోని రావిరాల గ్రామం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కేందుకు సిద్ధమైంది. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ గారిని రావిరాల గ్రామ నూతన ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన కత్తుల కళ్యాణి యాకాంతం, ఉప సర్పంచ్ ఆరె తరుణ్ మరియు వార్డు సభ్యులు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధిఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే మురళి నాయక్ హృదయపూర్వకంగా అభినందించారు. గ్రామ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రావిరాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలు, మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.పారదర్శక పాలనే లక్ష్యంగ్రామ పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, రావిరాలను జిల్లాలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేకుండా ముందుకు సాగాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు కత్తుల కుమార్, పబ్బ సూర్యప్రకాష్, కడారి వెంకటమల్లు, శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే స్థానిక పార్టీ నాయకులు జిలుకర యాలాద్రి, రాస వెంకట్ రెడ్డి, బత్తిని పార్థసారథి, మార్క రాములు, రేఖ అశోక్, వద్ది కమలాకర్ తదితరులు పాల్గొని నూతన బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్లమెంట్లో ఆమోదించిన నూతన ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి

**వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో చట్టం ప్రతులను దగ్ధం చేసిన సంయుక్త కిసాన్ మార్చా నాయకులు**



**తొలి అక్షరం/వరంగల్ :** గత నాలుగు రోజుల క్రితం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదించిన నూతన ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సంయుక్త కిసాన్ మార్చా (ఎస్ కే యం)ఆధ్వర్యంలో చట్టం ప్రజలను దగ్ధం చేశారు.మోడీ ప్రభుత్వం ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో హతాత్తుగా ఈ బిల్లును ప్రవేశపెట్టిందని ఇందులో గ్రామీణ పేదల,ఉపాధి అవకాశాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని వారు అన్నారు.క్రమక్రమంగా ఉపాధి హామీ పని దినాలు ఎత్తివేసే కుట్రలో భాగంగానే ఈ నూతన చట్టం తీసుకువచ్చారని వారన్నారు.గతంలో వందరోజుల పని దినాలు మాత్రమే ఉంటే రైతు సంఘాలు 200 పని దినాలు కావాలని ఆందోళన చేస్తుంటే మోడీ ప్రభుత్వం మాత్రం 125 రోజులు పని దినాలుగా ప్రకటించిందని వాస్తవానికి ఇది కూడా అమలు కాదని వారు తెలిపారు.ఇంతకుముందు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం ఖర్చు చేస్తే ఈ నూతన చట్టంలో కేంద్రం 60 శాతం రాష్ట్ర 40 శాతం నిధులు కేటాయించాలని ఉందని వారు అంటూ గతంలోనే అర కోర నిధులు, మంజూరు చేసేదని, ఇప్పుడు ఆ కొంత నిధులు కూడా రావని అన్నారు.మోడీ ప్రభుత్వం ఎన్డీఏ వ్యతిరేక రాష్ట్ర ప్రభుత్వాలపై కక్ష తీసుకునేందుకు ఇది బాగా ఉపయోగపడుతుందని వారన్నారు.భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 40 కోట్లకు పైగా వ్యవసాయ కూలీలు ఈ ఉపాధి హామీ పథకం కింద ఎంతో కొంత లబ్ధి పొందుతున్నారని ఈ నూతన చట్టం వల్ల ఉపాధి అనేది హక్కుగా కాక ప్రభుత్వం ఇచ్చే బిక్షగా మారిందని వారు విమర్శించారు.ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేసి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ డిమాండ్ల సాధనకు ఐక్య ఆందోళనలు చేపడతామని కేంద్ర,ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు,ఓదెల రాజయ్య,ఊరటి హంసల్ రెడ్డి బొల్లు ఎల్లయ్య బొజ్జం కమలాకర్ యారా ఐలయ్య జక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి సర్పంచ్ జాటోత్ రామ్ సింగ్ నాయక్

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సమక్షంలో పార్టీలో చేరిక**

**బోటిమీది తండా నుంచి కాంగ్రెస్‌లోకి ప్రజాప్రతినిధుల భారీ చేరిక30 మంది కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానం**

**పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం: ఎమ్మెల్యే హామీ**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 20:** నెల్లికుదురు మండల కేంద్రంలోని మండలంలోని బోటిమీది తండాకు చెందిన స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్‌గా గెలుపొందిన జాటోత్ రామ్ సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ అరుణ, ఉపసర్పంచ్ బానోత్ బోడి, వార్డ్ సభ్యులు మాలోత్ వీరన్న, జాటోత్ రమేష్, రజిత, బానోత్ లు సహా మరో 30 మంది కార్యకర్తలు మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సమక్షంలో మానుకోటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వావిలాల, రాజ్య తండా సర్పంచులు గోగుల మమత ప్రశాంత్, దారవత్ విజయ ఆనంద్, నాయకులు నలమాస శ్రీనివాస్, చిర్ర బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ మలిశెట్టి శోభన్‌రామస్వామి మృతి పట్ల సంతాపం..

**50 కిలోల బియ్యం వితరణ మానవత్వాన్ని చాటుకున్న అయ్యగారిపల్లి సర్పంచ్**




**తొలి అక్షరం/ఇనుగుర్తి, డిసెంబర్ 20:** అపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే అసలైన తృప్తి ఉందని అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్ మరోసారి నిరూపించుకున్నారు. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కారంపూరి రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం ఆయన నివాసానికి వెళ్లిన సర్పంచ్ మలిశెట్టి శోభన్.. రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పుట్టెడంత దు‘ఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి తక్షణ సాయంగా 50 కేజీల బియ్యం అందజేశారు.అండగా ఉంటాం:ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రామస్వామి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, వారి కుటుంబం కోలుకునే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవ్వడమే తన ప్రాధాన్యతని ఆయన పేర్కొన్నా. ఈ కార్యక్రమంలో అయ్యగారిపల్లి ఉప సర్పంచ్ కొనతం జ్యోతి వెంకన్న, మాజీ సర్పంచ్ మామిడి శోభన్ బాబు, మాలోత్ జ్యోతి భద్రు నాయక్, బానోత్ స్వరూప సంధ్య నాయక్, మామిడి భవాని కిరణ్, మామిడి భద్రయ్య, మలిశెట్టి రవి, బొర్ర శ్రీనివాస్, బొల్లు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కంటిపాపల్లాంటి పిల్లల కన్నీటి గాథ: తండ్రిని కోల్పోయి అనాథలైన చిన్నారులకు అండగా నిలుద్దాం!

**నీడ కోల్పోయిన పసిమొగ్గలు.. నెల్లికుదురు రఫీ అకాల మరణంతో చిధ్రమైన కుటుంబం**

**చిన్నారుల భవిష్యత్తు కోసం మానవత్వంతో కదిలి రావాలి**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 20:** నెల్లికుదురు మండల కేంద్రంలోని విధి ఆడిన వింత నాటకంలో ఇద్దరు పసి ప్రాణాలు దిక్కులేనివయ్యాయి. కష్టపడి పనిచేస్తూ, కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకునే ఎస్.కే. రఫీ (రెహమాన్ చికెన్ సెంటర్ ఉద్యోగి) అకాల మరణం ఆ ఇంట్లో తీరని చీకట్లను నింపింది. నిన్నటి వరకు తండ్రి వేలిని పట్టుకుని నడిచిన ఆ ఇద్దరు చిన్నారులు, నేడు ఆయన లేని లోటుతో వెక్కి వెక్కి ఏడుస్తుంటే చూసేవారి కళ్లు చెమర్చుతున్నాయి.**ప్రశ్నార్థకమైన చిన్నారుల భవిష్యత్తు:** రఫీ మరణంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయింది. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ పేద కుటుంబంలో, ఇప్పుడు ఆ ఇద్దరు ఆడపిల్లల చదువు, తిండి, ఆశ్రయం అన్నీ గాలిలో దీపాల్లా మారాయి. వారు అనాథలుగా మిగిలిపోకూడదంటే మనందరి చేయూత ఎంతో అవసరం.**దాతలారా.. కదలిరండి:** నెల్లికుదురు గడ్డపై ఎందరో దాతలు, నాయకులు ఆపదలో ఉన్నవారిని ఆదుకున్న చరిత్ర ఉంది. ఈ రోజు ఆ ఊరి బిడ్డలైన ఈ చిన్నారుల కోసం మనం చేతులు కలపాల్సిన సమయం వచ్చింది. మీరు అందించే చిన్న మొత్తం ఆ పసిపిల్లల భవిష్యత్తుకు పెద్ద భరోసా ఇస్తుంది. మన స్వల్ప సాయం ఒక గొప్ప మార్పుకు నాంది కావాలని కోరుకుంటున్నాము. మీరు సహాయం చేయాలనుకుంటే: నంబర్‌కు గూగుల్ పే ఫోన్ పే ద్వారా మీ వంతు సహకారాన్ని అందించగలరు. ఫోన్ పే నంబర్: 8688003748 లి సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 8688003748

# నర్సింహులపేట కాంగ్రెస్‌లో 'సర్జికల్ స్ట్రైక్': నలుగురు నేతల వికెట్లు డౌన్!

**ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ 'రుద్రరూపం'..**

**క్రమశిక్షణ ఉల్లంఘిస్తే వేటు తప్పదని హెచ్చరిక!**

**గ్రామ అధ్యక్షుడికి ఉద్వాసన.. ముగ్గురు సీనియర్ నేతలపై బహిష్కరణ అస్త్రం!**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 20:** నర్సింహులపేట మండల కాంగ్రెస్‌లో రాజకీయ తుఫాను చెలరేగింది. ఎన్నాళ్లుగానో అంతర్గతంగా సాగుతున్న అసమ్మతి సెగలకు ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ చెక్ పెట్టారు. పార్టీలో ఉంటూనే పార్టీకి గొడ్డలి పెట్టులా మారిన వారిపై 'క్రమశిక్షణ' అస్త్రాన్ని ప్రయోగించారు. శనివారం విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు జినుకుల రమేష్ వెల్లడించిన వివరాలు నియోజకవర్గవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి.పదవులు ఊడాయి.. పార్టీ నుంచి బయటకు పంపారు!ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పార్టీ లైన్ దాటిన నలుగురు కీలక నేతలపై వేటు పడింది: లి కడుదుల రామకృష్ణ: నర్సింహులపేట గ్రామ పార్టీ అధ్యక్ష పదవి నుంచి 3 నెలల పాటు బర్తర్ఫ్ చేస్తూ షాక్ ఇచ్చారు. లి పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి (మాజీ పీఏసీఎస్ డైరెక్టర్): పార్టీ నుంచి సస్పెన్షన్. లి వెన్నం రవీందర్ రెడ్డి (సీనియర్ నాయకుడు): పార్టీ నుంచి సస్పెన్షన్. లి కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి (రామన్నగూడెం మాజీ సర్పంచ్): పార్టీ నుంచి సస్పెన్షన్.సింహం గర్జించింది.. లైన్ దాటితే అంతే!ఈ సందర్భంగా జినుకుల రమేష్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ అనేది ఒక క్రమశిక్షణ గల సైన్యం. ఇక్కడ వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం. ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ నాయకత్వాన్ని ధిక్కరిస్తూ, పార్టీకి నష్టం చేకూర్చేలా వ్యవహరిస్తే ఎంతటి వారైనా బయటకు వెళ్లాల్సిందే" అని హెచ్చరించారు. ఈ నిర్ణయం మండలంలోని ప్రత్యర్థి వర్గాలకు వెన్నులో వణుకు పుట్టిస్తోంది.రాజకీయ ప్రకంపనలు..ఈ అకస్మిక సస్పెన్షన్ వేటుతో నర్సింహులపేట రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి, పార్టీ బలోపేతానికి పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని అధిష్టానం ఈ చర్య ద్వారా స్పష్టమైన సంకేతాలు పంపింది.

# ఎంపీపీ ఎస్ రేగుల పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**పౌష్టిక ఆహారం పౌష్టిక ఆహారం విద్యార్థులకు ప్రతిరోజు ముఖ్యం**






**తొలి అక్షరం/కొడకండ్ల డిసెంబర్ 20 :** మండలంలో రేగుల గ్రామంలోని ఎంపీపీ ఎస్ లో నేడు ఫుడ్ ఫెస్టివల్ ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా పేరెంట్స్ కు ముందుగానే ఆహ్వాన పత్రికలను పంపించి పోషక విలువలతో కూడిన వంటకాన్ని తయారుచేసుకుని రమ్మని తెలియజేయడం జరిగింది. స్థానికంగా అందుబాటులో ఉండే పదార్థాలతో ఒక పోషక ఆహారాన్ని తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం ఉండేలా చూసుకోవాలని పౌష్టిక ఆహారాన్ని ప్రోత్సహించడమే పోషణ ఆహారోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని హెచ్ఎం పాక మాధవి అన్నారు. అలాగే ప్రతి ఒక్క పేరెంట్ కూడా ప్రతిరోజు పిల్లలకు తినే ఆహారంలో పౌష్టిక విలువలు సమపాళ్లలో ఉన్నట్లయితే నిరోధక శక్తి మెరుగై పిల్లలు ఆరోగ్యకరమైన బాల్యాన్ని గడుపుతారని స్థానికంగా లభించే ఆహారాలలో కూడా ఎన్నో పోషక విలువలు ఉంటాయని వాటిని తల్లిదండ్రులు గుర్తించాలని పిండి పదార్థాలలో బియ్యం ,గోధుమలు ,మొక్కజొన్న ,సజ్జ ,సగ్గుబియ్యం. ఫలాలలో నారింజ ,ఆపిల్ ,అరటి జామ ,దానిమ్మ. కూరగాయలలో కాలీఫ్లవర్ ,క్యాబేజ్, వంకాయ, టమాట ,బీరకాయ ,చిక్కుడుకాయ మొదలగునవి పెసల్లు,చిరుధాన్యాలు అలాగే పిల్లలకి ప్రతిరోజు పాలు, పెరుగు వంటివి అందించాలని పప్పులు ,మునగాకు కరివేపాకు వంటి పదార్థాలలో విటమిన్స్ ఉంటాయని వీటన్నిటిని విద్యార్థులకు అందించి వారి పెరుగుదలకు మేధాశక్తికి ప్రతి పేరెంట్ జాగ్రత్త వహించాలని పిటిఎం మీటింగ్ ద్వారా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ఎం పాక మాధవి టీచర్ మనిత, ఏఎన్ఎం టీచర్స్ జయమ్మ, స్వరూప ,పేరెంట్స్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరిస్తాం

**కొత్తూరు సీఐ నరసయ్యను సన్మానించిన సర్పంచులు చిట్టేడి నరసింహారెడ్డి,బోకుల శ్రీరాములు, మీనాక్షి దశరథ్ నాయక్**

**నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన సీఐ నరసయ్య**



**తొలి అక్షరం/కొత్తూర్,డిసెంబర్ 20:** కొత్తూరు మండలంలోని మల్లాపూర్,మక్తగూడ, మల్లాపూర్ తండాల నూతన సర్పంచులు చిట్టేడి నరసింహారెడ్డి,బోకుల శ్రీరాములు, మీనాక్షి దశరథ్ నాయక్ మర్యాదపూర్వకంగా కొత్తూరు సిఐ నర్సయ్యను కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ..గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరిస్తామని నూతన సర్పంచులు సీఐ నర్సయ్యకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్,ఉప సర్పంచ్లు రాములు గౌడ్, శంకర్ నాయక్,వార్డ్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించండి..

- **లింకు రోడ్డు నిర్మాణంకు రూ.50 లక్షలు విడుదల**
- **శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళీ నాయక్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 20:** పట్టణ అభివృద్ధికి సహకరించాలని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ కోరారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోనిశనిగాపురం రోడ్డు మీదుగా ఫాతిమా స్కూల్ నుండి కేసముద్రం రోడ్డుకు కలిపేందుకు లింకు రోడ్డు నిర్మాణంకు శాసనసభ్యులు మురళి నాయక్ రూ.50 లక్షలు నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు మున్సిపాలిటీ డెవలప్మెంట్ ఫండ్ నుండి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం కై స్థల పరిశీలిన చేశారు.దీనికి సహకరించిన ఫాతిమా స్కూల్ యాజమాన్యం ను ప్రశంసించారు. గత 10 ఏండ్ల పాలనలో మున్సిపాలిటీ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం – ప్రజా ప్రభుత్వం అని, ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ రాజేశ్వరరావు, మున్సిపాలిటీ డిఇ చిప్ప ఉపేందర్,ఫాతిమా స్కూల్ యాజమాన్యం, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అయ్యవారిపల్లిలో నోట్ బుక్స్ పంపిణీ







**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 20:** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ ఆధ్వర్యంలో ఫరూక్నగర్ మండల్ అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాల లో మరియు లాల్ సింగ్ తండా పాఠశాల ఉప్పరిగడ్డ తండా విద్యార్థులకు బుక్స్ పంపిణీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గందే సురేష్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 25 వేల నోటుబుక్స్ షాద్ నగర్ ఆర్యవైశ్య వ్యాపారుల సహకారంతో పంపిణీలో భాగంగా ఈరోజు అయ్యవారిపల్లి గ్రామంలో నోట్ బుక్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా బుక్స్ కమిటీ చైర్మన్ మరియు ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ మాట్లాడుతూ తన పుట్టిన గ్రామంలో బుక్స్ పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరక్ నగర్ మండల మాజీ అధ్యక్షులు అనుమరి మురళి, మండల కార్యదర్శి బండారు శంకర్, మండల కోశాధికారి గజవాడ యశ్వంత్, జిల్లా మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మల్పెద్ది శ్రీనివాస్, జిల్లా యువజన సంఘం కోశాధికారి మరియు సామాజిక కార్యకర్త నీల రవీందర్, పాఠశాల హెడ్ మాస్టర్ సహన, చంద్రశేఖర్ టీచర్, నర్సింగ్ తండా పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, సంపత్ కుమారి, ఉప్పరిగడ్డ తండా టీచర్ అనూష, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బత్తిని అనిల్ ఇంట వెలసిన చందమామ... 'బౌషిక' పాప ఘన జన్మదిన వేడుకలు

**ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్ కుమార్తె పుట్టినరోజు**

**ఆశీర్వాదాలు, శుభాకాంక్షలతో నిండిన ఆనందక్షణాలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 20:** నెల్లికుదురు మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రామానుజపురం గ్రామం శనివారం చిన్నారి బౌషిక జన్మదిన వేడుకలతో సందడిగా మారింది. మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ బత్తిని అనిల్ – కృష్ణవేణి దంపతుల ముద్దుల కుమార్తె పుట్టినరోజును పురస్కరించుకొని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.అమ్మానాన్నల ఇంట వెలసిన చందమామలా, ఆటపాటలతో ఆనందం పంచే చిట్టితల్లి బౌషికకు బంధుమిత్రులు, గ్రామస్తులు, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. "ముసిముసి నవ్వుల ముత్యాల హారం… ఈ చిన్నారి నవ్వులే మా ఇంటి వెలుగుల దివ్వెలు" అంటూ తండ్రి బత్తిని అనిల్ ఈ సందర్భంగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ వేడుకలో ఎర్రబెల్లిగూడెం, రామానుజపురం పరిసర ప్రాంతాల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. బౌషిక ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లుతూ నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని వారు ఆకాంక్షించారు. బత్తిని కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామస్తులు పాల్గొని ఈ జన్మదిన వేడుకను మరింత హృద్యంగా మార్చారు.

# క్రిస్మస్ వేడుకలు ఏర్పాట్లపై సమీక్ష

**క్రిస్మస్ పండగను ప్రభుత్వ ఆదేశాల మేరకు వైభవంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**






**తొలి అక్షరం/వరంగల్,డిసెంబర్19:** క్రిస్మస్ పండగను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజక వర్గానికి 2 లక్షలు ఖర్చుతో మూడు నియోజక వర్గాల వారిగా వరంగల్ నర్సంపేట వర్ధన్నపేట తహసీల్దార్లకు ఏర్పాట్లు పురమాయించారు. ఈ పండుగ ఏర్పాట్లను అధికార యంత్రాంగం డబ్ల్యూఎంసి కమిషనర్, డిపిఓ, ఎలక్ట్రిసిటీ, పోలీస్ తదితర శాఖల అధికారుల కు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుటకు తగు ఏర్పాటు చేయాలని, గత క్రిస్మస్ పండగలో ఏదేని అవాంతరాలను పునరావృతం కాకుండా చూడాలని జిల్లా మైనారిటీ అధికారిని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయం తో పని చేయాలని, పండగ వాతావరణం శాంతి యుతంగా, ఆనందంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ నర్సంపేట ఆర్డీవో లు సుమా ఉమారాణి లు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, సంబంధిత మండలాల తాసిల్దార్లు, దీన్ దయాల్ పాస్టర్, వినయ్ పాస్టర్, దావీద్ కొండ, ప్రభాకర్, ఎమ్మెస్ రాజు మాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లిని పరామర్శించిన జాబిశెట్టి



**తొలి అక్షరం/కల్లూరు, డిసెంబర్20:** కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ను బిఆర్ఎస్ నాయకులు జాబిశెట్టి హాస్పిటల్ అధినేత జాబిశెట్టి శ్రీనివాసరావు, లింగాల గ్రామ కాంగ్రెస్ నాయకులు కృష్ణ అర్జున్ రావు శనివారం పరామర్శించినారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, ఆరోగ్యానికి సంబంధించిన తగు సూచనలు సలహాలు ఇచ్చి త్వరగా కోలుకోవాలని కోరారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

**- లబ్ధిదారులకు అందించిన బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి..**



**తొలి అక్షరం/ఖమ్మం డిసెంబర్ 20:** ఆడపిల్ల పెళ్లి పేదింటికి భారం కాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం అన్నారు క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.. శనివారం కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కల్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ బుర్ర కృష్ణతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుర్ర కృష్ణ మాట్లాడుతూ.. ఆడపిల్ల పెళ్ళికి పెద్దన్నల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. తొలిసారిగా సర్పంచ్ గా ఎన్నికైన తరువాత ఇలాంటి సంక్షేమ కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కగూడెం సర్పంచి బుర్ర కృష్ణ, ఉప సర్పంచ్ కొమ్ము ఎల్లమ్మ, వార్డు మెంబర్లు కొమ్ము సుధాకర్, కన్నెబోయిన భద్రకాళి, కన్నెబోయిన సురేష్ , కొమ్ము గోపి, నాయకులు బుర్ర వెంకన్న, బుర్ర వీరబాబు, బుర్ర మమత, బుర్ర రజిత, కన్నెబోయిన తిరపయ్య , బొల్లం లింగరాజు, వల్లెపు గోపాలరావు, గణపారపు వినయ్ , కన్నెబోయిన లింగరాజు తదితరులు పాల్గొన్నారు..

# జాతర విధులను నిర్వర్తించేందుకు అన్ని శాఖల సమన్వయంతో వాట్సాప్ గ్రూప్







### ఐనవోలు జాతరలో భక్తుల సౌకర్యార్థం పటిష్ట ఏర్పాట్లు

**జాతరను ప్రశాంతంగా,విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లురాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు**



**తొలి అక్షరం/హనుమకొండ జిల్లా:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో ఈ నెల 13వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఐనవోలు జాతర ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,ఆలయ కమిటీ ప్రతినిధులతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ, రెవెన్యూ,పోలీస్,ఆర్ అండ్ బీ,ఆర్టీసీ,పంచాయతీ రాజ్,విద్యుత్,కుడా,మున్సిపల్,మిషన్ భగీరథ,ఇతర అధికారులతో ఆయా శాఖల ఆధ్వర్యంలోవైద్య సదుపాయాలు,ట్రాఫిక్ నిర్వహణ,పార్కింగ్,భద్రత వంటి జాతరలో ఏర్పాట్లు,తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు లు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఐనవోలు జాతర నేపథ్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించాలన్నారు. బస్టాండ్ ఏర్పాటు చేసే చోట భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ కూడా భక్తుల కోసం తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు.జాతరలో పారిశుధ్య నిర్వహణ ఎంతో ముఖ్యమని పంచాయతీ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అవసరమైతే పక్కన ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించిన సిబ్బందిని పారిశుద్ధ్య నిర్వహణకు కేటాయించాలని సూచించారు. జాతరలో ఇరవై నాలుగు గంటలు విద్యుత్ అంతరాయం లేకుండా ఏ చిన్న సమస్య లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చూసుకోవాలన్నారు. జాతరకు చిన్నపిల్లల కొరకు అంగన్వాడీ కేంద్రాలలో అందించే బాలామృతం పౌష్టికాహారాన్ని ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల ఆరోగ్య సంరక్షణ కు జాతర ప్రాంగణంలో వైద్య సదుపాయాలు కల్పించాలని అన్నారు. జాతర లో 108 వాహనాలు అందుబాటులో ఉంచాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రజలు అవగాహన కల్పించేలా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జాతరలో మహిళా సంఘాలకు స్టాల్స్ ఏర్పాటు చేయించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, అందులో మహిళలకు ప్రత్యేకంగా టాయిలెట్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు కూడా స్వచ్ఛందంగా వైద్య సేవలు అందించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేయాలన్నారు. అదనంగా బస్సుల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.ఐనవోలు జాతర నుండి భక్తులు కొమురవెల్లి, మేడారం కు వెళ్లే అవకాశాలు ఉంటుందని,అందుకు తగినవిధంగా బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.భక్తులు ఇబ్బందులు పడకుండా సరైన పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు తగిన ముందస్తు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. జాతరలో అనుమానితులు,దొంగతనాలు జరగకుండా పోలీసుల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు జాతరకు వస్తారని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు.జాతర ఏర్పాట్లలో సంబంధిత శాఖల పనితీరును బట్టి ప్రోత్సహకాలతో ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.మహిళలు జాతరలో పాల్గొంటారని,వారి భద్రత నిమిత్తం మహిళా పోలీసు సిబ్బందిని పోలీస్ శాఖ కేటాయించాలన్నారు.జాతర సమీపిస్తున్న దృష్ట్యా రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు.రోడ్లకు ఇరువైపులా ఇబ్బంది లేకుండా సైడ్ బర్మ్ లతో నింపాలన్నారు. ఆర్ అండ్ బీ,పోలీస్ శాఖలు సమన్వయంతో జాతరలో బ్యారీకేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శాశ్వత టాయిలెట్స్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని అన్నారు. జాతర ప్రాంగణంలో అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జాతర విశిష్టతను తెలియజేస్తూ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించాలన్నారు. 24 గంటల పాటు విధుల్లో ఉండే పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బందికి వారి ఆరోగ్య దృష్ట్యా మాస్కులు,భోజనం,తాగునీరు,తదితర సౌకర్యాలతో పాటు అవసరమైన వారికి వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు. నిత్యాన్నదాన కార్యక్రమంలో భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతర విధులను నిర్వర్తించేందుకు ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జాతర విధుల్లో ఉన్న వారిని మానిటరింగ్ చేసే అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతరలో ఏ చిన్న సంఘటన జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఐనవోలు జాతరను ప్రశాంతంగా నిర్వహించే విధంగా వివిధ శాఖలు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. జాతర ఏర్పాట్లు బాగుండాలని అన్నారు.సమ్మక్క జాతర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందబోతుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అక్కడ అభివృద్ధి పనుల ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని జోగులాంబ,కొండగట్టు,కీసర, ఇతర చారిత్రక దేవాలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు తగిన ప్రతిపాదనలు తయారు చేస్తుందన్నారు. ఐనవోలు జాతర ఏర్పాట్లను చాలెంజ్ గా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ ఐనవోలు జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. విఐపి దర్శనం కోసం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. విఐపి దర్శనం కోసం రుసుమ చెల్లించిన వారికి టోకెన్లు ఇవ్వాలని సూచించారు.జాతర లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,మహిళా పోలీస్ సిబ్బందిని ఎక్కువ గా కేటాయించాలని పేర్కొన్నారు.జాతరకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా రోడ్ల పక్కన వ్యవసాయ బావులు ఉన్నందున ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఆర్ అండ్ బి,పోలీసు అధికారులు సమన్వయంతో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.మంత్రి ఆదేశాల మేరకు ప్రతి శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.జాతర బందోబస్త్ లో పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జాతరలో మెరుగైన సౌకర్యాలను వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వివిధ శాఖలు ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. గత జాతర ఏర్పాట్లను గురించి సమీక్ష చేసి ఈ జాతర నిర్వహణలో పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు.ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ జాతర లో పది వాటర్ ట్యాంకర్లను జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని,డంపర్ బిన్లను ఏర్పాటు చేసి పారిశుధ్య నిర్వహణ చేపడుతామన్నారు.సమీకక్షా సమావేశం అనంతరం జాతర ఉత్సవాల పోస్టర్లను మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు,కలెక్టర్ స్నేహ శబరీష్,ఆలయ కమిటీ ప్రతినిధులు,తదితరులు ఆవిష్కరించారు.అదేవిధంగా పర్యాటక శాఖకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సురేఖ,ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు లను శాలువాలతో సత్కరించారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు కలెక్టరేట్ వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.ఈ సమావేశంలో డీసీపీ అంకిత్ కుమార్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత,హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్,కార్యనిర్వాహణాధికారి సుధాకర్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదవి 'ముచ్చట'.. బతుకు 'అగచాట్లు': మాజీలకు మిగిలింది అప్పులే..


### కొత్తవారికి ఎదురయ్యేది తిప్పలే?

### పట్టాభిషేకం ఒకరికి.. అప్పుల బాధ మరొకరికి: సర్పంచ్ పదవి.. వరమా? శాపమా?

### అభివృద్ధి 'సర్పంచ్' సొంతం.. అప్పులు 'మాజీల' వంతం: 22న కొత్త పాలన.. పాత కష్టాల మాటేమిటి?

### గ్రామాల్లో కొత్త కొలువుకు వేళాయే..

### పాత బాకీల గోడు వినేవారెవరు?




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 20:** పంచాయతీ ఎన్నికల పోరు ముగిసింది. ఈ నెల 22న రాష్ట్రవ్యాప్తంగా నూతన సర్పంచ్‌లు 'ప్రథమ పౌరులు'గా ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారైంది. ఊరంతా పండుగ వాతావరణం కనిపిస్తున్నా.. పదవీ విరమణ చేసిన మాజీ సర్పంచ్‌ల ఇళ్లలో మాత్రం 'బిల్లుల' భయం నీడలా వెంటాడుతోంది. లక్షలు ఖర్చు చేసి అభివృద్ధి చేసినా, నేడు అప్పుల ఊబిలో చిక్కుకున్న తమ పరిస్థితిని చూసి వారు కన్నీరుమున్నీరవుతున్నారు. అభివృద్ధి చేసిన పాపానికి అప్పులే బహుమానమా?గత ఐదేళ్లలో గ్రామ రూపురేఖలు మార్చాలని, పల్లె ప్రగతి కోసం సర్పంచ్‌లు తమ ఆస్తులు అమ్ముకొని, భార్యల నగలు తాకట్టు పెట్టి మరీ పనులు చేశారు. వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, సిమెంట్ రోడ్ల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించినా.. ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయి. పదవిలో ఉన్నప్పుడు గౌరవంగా బతికిన సర్పంచ్‌లు, ఇప్పుడు అప్పుల వాళ్లకి సమాధానం చెప్పలేక ముఖం చాటేయాల్సి వస్తోంది.కొత్త సర్పంచ్‌లకు సవాల్.. ఆ పాత అడుగులనే వేస్తారా?తాజాగా ఎన్నికైన నూతన సర్పంచ్‌లు కూడా ఎన్నికల్లో గెలిచేందుకు భారీగానే ఖర్చు చేశారు. అయితే మాజీల దుస్థితిని చూసి సామాన్య ప్రజల్లో ఒకటే చర్చ జరుగుతోంది: అప్పుల గూటికేనా ప్రయాణం?: పదవి రాగానే సంతోష పడుతున్న కొత్త వారు, రేపు బిల్లులు రాకపోతే మాజీల వలె రోడ్డున పడతారా? లి అభివృద్ధి సాధ్యమేనా?: చేతిలో నిధులు లేక, పెండింగ్ బిల్లుల భయం వెంటాడుతుంటే గ్రామాల అభివృద్ధికి వీరు ఎంతవరకు సాహసిస్తారు? “మాజీ సర్పంచ్ పరిస్థితి 'ముందు నుయ్యి – వెనుక గొయ్యి' అన్నట్లుగా ఉంది. చేసిన పనికి బిల్లులు రావు.. పాత అప్పులకు వడ్డీలు ఆగవు. ఇప్పుడు కొత్తగా వచ్చే వారు కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటారా? లేక ప్రభుత్వం నుంచి మార్పు వస్తుందా?“ అని గ్రామాల్లో చర్చ సాగుతోంది.వేచి చూద్దాం..ప్రమాణ స్వీకారం తర్వాత కొత్త పాలకవర్గం తమ గ్రామాలను ఎలా ముందుకు తీసుకెళ్తుంది? మాజీల బకాయిల కోసం ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుంది? గెలిచిన సంతోషం ముగిశాక, వీరు కూడా 'అప్పుల' గోదావరిలో ఈదుతారా లేక పారదర్శకమైన పాలనతో గ్రామాభివృద్ధికి బాటలు వేస్తారా అనేది తెలియాలంటే వేచి చూడాల్సిందే.




# యూరియా ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన

**తొలి అక్షరం/ఫరూక్ నగర్, డిసెంబర్ 20:** యూరియా ఫెర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్ పై ఫరూక్నగర్ మండల పరిధిలోని షాద్నగర్ మార్కెట్ యార్డులో షాద్నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా, రైతులు తమ ఇంటి నుండి స్మార్ట్ ఫోన్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవచ్చని సూచించారు. వచ్చే సోమవారం నుండి రైతులు తప్పనిసరిగా ఈ యొక్క ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. యాప్ లో మొబైల్ నెంబర్ తో ఓటీపి ద్వారా లాగిన్ అవ్వగానే పట్టాదారు పాస్ పుస్తకం నెంబర్ లేదా ఆధార్ నెంబర్ నమోదు చేసిన తర్వాత పంట వివరాలు, విస్తీర్ణం నమోదు చేసి బుక్ చేసుకోవాలని తెలిపారు. బుకింగ్ పూర్తయిన తర్వాత రైతు మొబైల్ కు ఒక ఐడి వస్తుంది. ఆ ఐడి ని సంబంధిత డీలర్ కు చూపించి నిర్ణీత సమయంలో యూరియా పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు..

# అందెశ్రీ ప్రాంగణంలో గద్దరన్న స్మృతి

### - పుస్తక ప్రదర్శనలో మెరిసిన సింగర్ మురళి కవిత్వం






**తొలి అక్షరం/ఇనుగుర్తి డిసెంబర్ 20:** తెలంగాణ ప్రజాయుద్ధనౌక, విప్లవ గాయకుడు గద్దరన్న గారి స్మృతికి అంకితంగా రూపొందించిన “పాలదార పాట – గద్దర్ యాదిలో” పుస్తక ప్రదర్శన కార్యక్రమం నేడు హైదరాబాద్‌లోని అందెశ్రీ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు, కవి సింగర్ మురళి తన కవిత్వంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.గద్దరన్న జీవితం, ఆయన ప్రజా పోరాటం, విప్లవ గళం, తెలంగాణ ఉద్యమానికి అందించిన అజరామరమైన సేవలను ప్రతిబింబించేలా రూపొందిన ఈ పుస్తకంలో సింగర్ మురళి రచించిన కవిత “పాటకు మరణం లేదు” ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. గద్ద రన్న మరణం కాదు, ఆయన ఆలోచనలే తరతరాలకు శ్వాసగా నిలుస్తాయని ఈ కవిత హృదయాన్ని తాకేలా వివరిస్తుంది. ‘‘తెలంగాణ పోరాటానికి గద్దరన్న గళమే ఊపిరి. ఆయన మాటలు, పాటలు, భావజాలం ఎప్పటికీ చావు లేనివి” అని సింగర్ మురళి ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాలదార పాట – గద్దర్ యాదిలో పుస్తకంలో తన కవిత చోటు దక్కడం గర్వకారణమని, ఇది గద్దరన్నకు తనవంతు నివాళి అని ఆయన భావోద్వేగంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కవులు, కళాకారులు, గద్దరన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుస్తకాన్ని తిలకించారు. గద్దరన్న ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచే యోధుడని, ఆయన స్మృతిని సజీవంగా నిలిపే ప్రయత్నమే ఈ పుస్తకమని వక్తలు అభిప్రాయపడ్డారు.

# కష్టజీవుల పొట్ట కొట్టి కార్పోరేట్లకు కట్టబెట్టే ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 20:** కమ్యూనిస్టుల ఒత్తిడితో 2005లో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి పథకంగా మార్చి జాతిపిత మహాత్మా గాంధీని అవమానించే రీతిలో పేరు మార్చి నిధులను దారి మళ్లించి అదాని అంబానీలకు కార్పొరేట్లకు కట్టబెట్టే విబి జీ రామ్ జి బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీవిగ్రహం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం 20 ఏళ్లుగా కార్మికులకు ఉపాధి చూపుతుందని ఈ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వంద రోజులు ఉపాధి కల్పించేందుకు రూపొందించబడిందని తెలిపారు. కానీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపూరితంగా వివరించి పథకంగా మార్పు చేస్తుందని విమర్శించారు. బి బి జి రామ్ జి బిల్లు ద్వారా కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత నుంచి వైదొలగుతుందని ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం కేవలం 60% మాత్రమే నిధులు ఇస్తామని 40% రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెబుతున్నాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రాలలో నిధులు లేక బిచ్చం ఎత్తుకునే పరిస్థితి ఉందని కేంద్రాల్లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్లజ్జగా నిస్సిగ్గుగా రాష్ట్రాలపై 40 శాతం భారం అవుతుందని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు ఎన్ని ఖర్చైనా రాష్ట్ర ప్రభుత్వాలు భరించుకోవాలని కేంద్రం తనకు వీలైనప్పుడు మాత్రమే విధులు ఇచ్చేలా రూపకల్పన చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ నీ తీసుకొని వచ్చి రాష్ట్రాల నుంచి లక్షల కోట్ల రూపాయలు నిధులను వసూలు చేసుకుని అందులో రాష్ట్రాల వాటాను ఇవ్వకుండా మొండికేస్తుందని విమర్శించారు. భవిష్యత్తులో ఉపాధి పనుల భారాన్ని రాష్ట్రంపై మోపేందుకు దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతుందని పార్లమెంటులో కమ్యూనిస్టులు అన్ని పార్టీలు ఎంపీలు నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జి రాంజీ పేరుతో పథకం తేవాలని అనుకుంటే నరేంద్ర మోడీకి దమ్ము ధైర్యం ఉంటే మున్సిపాలిటీలు కార్పొరేషన్ లో ఉపాధి హామీ నీ పేదలకు ఉపాధి కల్పించే పనులను. తీసుకురావచ్చు అని అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఎందుకు తొలగించారని స్వాతంత్ర సంగ్రామంలో ఈ ఆర్ఎస్ బీజేపీ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. బ్రిటిష్లకు ఆర్ఎస్ఎస్ లొంగిపోయిందని విమర్శించారు. స్వాతంత్రం వచ్చినాడే ఆర్ఎస్ఎస్ గాడ్సే రూపంలో గాంధీని పొట్టన పెట్టుకుంది అన్నారు. ఉపాధి హామీ పథకం దేశంలో కోట్ల మందికి అన్నం పెడుతుంది అని అన్నారు మహాత్మా గాంధీ పేరుని తొలగిస్తే బిజెపి నేతలకు వచ్చే వికృత ఆనందం ఏంటి అని ప్రశ్నించారు. ఉపాధి హామీ చట్టం మహాత్మా గాంధీ పేరుతోనే కొనసాగించాలని అన్నారు. ఉపాధి హామీ చట్టంలో పేదలు దరఖాస్తు చేసిన 15 రోజులు పని కల్పించాలని చెబుతుందని కొత్త బిల్లులో ప్రభుత్వం దగ్గర నిధులు ఉంటేనే పని కల్పిస్తారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాములకు పెత్తందారులకు మేలు కలిగించేలా 60 రోజులు నిషేధం అంటున్నారని విమర్శించారు. కూలీలు దొరకడం లేదని భూస్వాములకు పెత్తందాలకు అనుకూలంగా చట్టాన్ని మారుస్తున్నారని విమర్శించారు. మోడీ భూస్వాముల పక్షమా పేదల పక్షమా తేల్చుకోవాలని హెచ్చరించారు. ఈ చట్టాన్ని రద్దుచేసి బిల్లు పెట్టడాన్ని సిపిఎం వామపక్షాలు అన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. నరేంద్ర మోడీ తెచ్చిన రైతు చట్టాల వ్యతిరేకంగా యావత్ భారతదేశం రైతాంగం ఉవ్వెత్తున ఉద్యమించిందని మోడీ మెడలు వంచి చట్టాలను ఉపసంహరించుకునేలా కదం తొక్కిందని అన్నారు. కొత్త బిల్లులో 125 రోజుల పని కల్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్తున్నప్పటికీ గతంలో వంద రోజులు పని కల్పించిన చట్టంలో కేవలం కేవలం 40 లక్షల మందికి మాత్రమే వంద రోజుల పని కల్పించారని మిగిలిన కోట్లాదిమందికి పని దొరకలేదని అన్నారు ఉపాధి పని దినాలు పెంచినప్పుడుకు నిధులు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు చట్టం ప్రకారం ఉపాధి హామీ పని కూలీలకు 200 రోజులు పని కలిగించాలని రోజుకు రూ.. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం 8 శాతం మంది కూలీలకు మాత్రమే వంద రోజులు పని కలిగించారని అన్నారు. మిగిలిన 92 శాతం మంది కూలీలకు వంద రోజులు పని దొరకలేదని అన్నారు . జరగని పనులకు మోదీ ఉత్తిత్తి హామీలు ఇస్తున్నారని విమర్శించారు బిజెపి నిప్పుతో చెలగాటమాడుతుందని ఇప్పటివరకు మతం పేరుతో కులం పేరుతో దేవుని పేరుతో రాజకీయాలు చేశారని ఏ దేవుడు ప్రజలను ఆకలితో పస్తులు ఉండాలని అంటున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టానికి బిజెపి ఉరేసిందని విమర్శించారు. భూస్వాములకు పెత్తందారులకు కార్పొరేట్లకు కోటీశ్వరులకు ఊడిగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని పాలకులను ప్రజలు బజార్ కిడ్చే రోజు దగ్గరనే ఉందని అన్నారు. భూస్వాములకు పెత్తందారులకు వ్యాపారులకు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ బిజెపి ప్రభుత్వం ఆదానిలకు అంబానీలకు లక్షల కోట్ల ఆస్తులను పెంచుకునేలా ఉపాధి హామీ చట్టాన్ని నీరు కారుస్తున్నారని విమర్శించారు దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఈ పథకాన్ని బిల్లును వ్యతిరేకించా లని బిల్లును ఉపసంహరించేంతవరకు దేశ ప్రజలంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య ఆకుల రాజు అల్వాల వీరయ్య. జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజ మౌళి. పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్. వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న. చీపిరి యాకయ్య. హేమా నాయక్. బానోతు వెంకన్న. చాగంటి భాగ్యమ్మ. ఏరియా కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్. కోటి. యమగాని వెంకన్న. గౌని వెంకన్న. ఎండి రజాక్. ఎర్ర శ్రీను. ఇల్లుటూరి లాలయ్య. మందుల మహేందర్. తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో ఎమ్మెల్యేలు సరిగా పనిచేయలేదా

### స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యేలో సమన్వయ లోపం

### రాజగోపాల్ రెడ్డి తీరుపై మరోమారు చర్చ



**నల్లగొండ,డిసెంబర్20:** పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బాగా దెబ్బతిన్న జిల్లాల్లో నల్లగొండ కూడా ఉంది. ఇక్కడి ఎమ్మెల్యలే÷–లో అనైక్యత ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎవరికి వారే అన్న చందంగా సాగడంతో ఈ జిల్లాల్లో అనేక గ్రామాలను కాంగ్రెస్ కోల్పోయింది. ఇద్దరు మంత్రులు ఉన్నా పట్టుదలగా పనిచేసినట్లుగా కనిపించలేదు. ఇదే విషయమై పిసిసి భేటీలో చర్చించారు. రెబల్గా ఉంటున్న రాజగోపాల్ రెడ్డి కూడా సరిగా పనిచేయలేకపోయారు. ఆయన మంత్రిపదవిపై ఆశపెట్టుకుని రాకపోయేసరికి సైలెంట్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కొరకరాని కొయ్యగా మారారని పార్టీలో ప్రచారం ఉంది. మంత్రివర్గంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశించినా తీసుకోలేదని ఆయన సన్నిహితులు వాపోతున్నారు. ఆయనకు మనం మంత్రి పదవి హామీ ఇచ్చారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలప్పుడు పార్టీ గెలుపునకు సహకరించారు' అని రాహుల్ గుర్తుచేసినట్టు సమాచారం. సామాజిక సమీకరణాలను సమీక్షించి, వీలైనంత త్వరలో రాజగోపాల్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు రాహుల్ సూచించినట్టు తెలిసింది. రెండో పర్యాయం జరిగిన మంత్రివర్గ విస్తరణలో తనకు బెర్తు ఖాయమని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భావించారు. ఆ మేరకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి సంకేతాలు అందటంతో ఆయన సన్నిహితులు ఫ్లెక్సీలు, దండలు, బ్యాండ్‌బాజాలు సిద్ధం చేసుకున్నారు. కానీ అదే సమయంలో ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి అడ్డు తగులుతూ.. రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానానికి లేఖ రాశారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకునే కుట్రలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి ఈ లేఖ రాయించారని రాజగోపాల్‌రెడ్డి అనేక సందర్భాల్లో తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఇక అప్పటినుంచి ఆయన నేరుగా సీఎం రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పదునైన విమర్శలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పెద్దగా పనిచేయలేదన్న ప్రచారం కూడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డిపై రాజగోపాల్‌రెడ్డి నిరంతరం విమర్శనాస్త్రాలు సంధిస్తున్న నేపథ్యంలో సీఎం సన్నిహితవర్గం రంగంలోకి దిగింది. రాజగోపాల్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. రాజగోపాల్‌రెడ్డి సీఎంకు వ్యతిరేకంగా మాట్లాడిన ఆడియోలు, వీడియో క్లిప్పింగులు, పత్రికా వార్తలను సేకరించి ఏఐసీసీకి పంపినట్టు సమాచారం. తమకు అనుకూలంగా ఉన్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ద్వారా రాజగోపాల్‌రెడ్డి మీద క్రమశిక్షణ చర్యలకు ఒత్తిడి చేయించినట్టు తెలిసింది. మంత్రిపదవి విషయంలో ఇప్పటికే వారి కుటుంబం నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్నారని, ఉమ్మడి నల్లగొండలో ఇద్దరు రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలే క్యాబినెట్‌లో ఉన్నారని కేసీ వివరించినట్టు సమాచారం. సామాజికవర్గాలను సమీక్షించి రాజగోపాల్‌రెడ్డిని సర్దుబాటు చేయాలని, తెలంగాణ నాయకత్వంతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని రాహుల్‌గాంధీ సూచించినట్టు తెలిసింది. దీంతో ఈ విషయంలో ఇంకా ఎటూ తేల్చలేకపోతున్నారని సమాచారం

# సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

### గందరగోళంలో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు

### అమెరికాను వీడి వెళ్లొద్దని గూగుల్ అడ్వయిజరీ




**న్యూయార్క్,డిసెంబర్20:** అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ ఇప్పుడ కలకలం సృష్టిస్తోంది. ఈ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసినట్లు ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదురవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి–మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ అడ్వయిజరీ దీనిని సమర్థించేలా ఉంది. దీంతో వచ్చే ఏడాది వరకు ఉద్యోగులకు కష్టాలు తప్పేలా లేవు.



# అమెరికా సిబ్బందిపై దాడికి ప్రతీకారం

### ఇస్లామిక్ టెర్రరిస్టులపై అమెరికా దాడి

**న్యూయార్క్,డిసెంబర్20:** సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలను అమెరికా టార్గెట్ చేసింది. ఆ స్థావరాలపై అమెరికా సైన్యం వైమానిక దాడలు చేసింది. ఇటీవల అమెరికా సిబ్బందిపై సిరియా దాడి చేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులకు పాల్పడినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానిత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు సిరియాలో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడి చేశారని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల వెల్లడించారు. ఐఎస్ఐఎస్ ఫైటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆయుధ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా డిఫెన్స్ మంత్రి పీట్ హెగ్‌సేత్ తెలిపారు. ఆపరేషన్ హాక్ఐలో భాగంగా ఆ దాడి జరిగినట్లు ఆయన చెప్పారు. ఇదేమీ యుద్ధం కాదు అని, ఇది కేవలం ప్రతీకారం మాత్రమే అని ఆయన అన్నారు. మా శత్రువులను వేటాడామని, వాళ్లను చంపేశామని అన్నారు. ఈ దాడుల ప్రక్రియ కొనసాగుతుంద న్నారు. సెంట్రల్ సిరియాలో ఉన్న ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన అనేక టార్గెట్లను ధ్వంసం చేసినట్లు ఇద్దరు అమెరికా అధికారులు పేర్కొన్నారు. సెంట్రల్ సిరియాలోని పల్మైరాలోఉన్న దళాలపై జరిపిన దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, ఓ ఇంటర్‌ప్రిటర్ మరణించారు. అమెరికా దళాలకు చెందిన సుమారు వెయ్యి మంది సైనికులు ఇంకా సిరియాలోనే ఉన్నారు.

# తిరుమలలో అధ్యయనోత్సవాలు



**తిరుమల,డిసెంబర్20:**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 25 రోజుల పాటు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు రంగనాయకుల మండపంలో అధ్యయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జియ్యంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా

## 25న వస్తోన్న థ్రిల్లర్

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు మందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన




విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి.సంతోష్ లైటింగ్, ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాలోని భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లు చూసి భయపడే అవకాశం ఉన్నందున, గుండె బలహీనంగా ఉన్నవారు ఈ సినిమా చూడకూడదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇందులో త్రిగుణ్, అఖిల్ రాజ్ హీరోలుగా నటించగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించింది. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో చూడాలి.

# మళయాల దర్శకుడు, నటుడు శ్రీనివాసన్ కన్నుమూత



మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటుడు, దర్శకుడు, స్క్రీన్ ప్లే రచయిత శ్రీనివాసన్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. నటుడిగా, దర్శకుడిగా, కథా రచయితగా ఐదు దశాబ్దాల పాటు కేరళ చిత్ర పరిశ్రమకు ఆయన సేవలు అందించాడు. 'వడక్కునోక్కియంత్రం', 'చింతవిశిష్టాయ శ్యామల' వంటి చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా రాష్ట్ర, జాతీయ అవార్డులను కూడా అందుకున్నారు. శ్రీనివాసన్ ఇద్దరు కుమారులు వినీత్ శ్రీనివాసన్, ధ్యాన్ శ్రీనివాసన్ కూడా మలయాళ చిత్ర పరిశ్రమలో నటులుగా, దర్శకులుగా రాణిస్తున్నారు. శ్రీనివాసన్ మృతి పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, నటులు మోహన్ లాల్, మమ్ముట్టి సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# సామాజిక సందేశంతో వస్తోన్న దండోరా




గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, 'మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసింద్రా ఆ దేవుడు..' అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

\-------------



# బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

ర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

\----------

# నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తోన్న ఆంధ్రా కింగ్ తాలూకా

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ ఎ÷-లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని




ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

# పవన్‌తో నటించడం ఒక గౌరవం: రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న నటి రాశీ ఖన్నా, తాజాగా షూటింగ్ సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన బీటీఎస్ (బిహైండ్ ది సీన్స్) వీడియోలను అభిమానులతో పంచుకున్నారు.తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియోలను షేర్ చేసిన రాశీ ఖన్నా, "యాక్షన్ మరియు కట్ మధ్య నిశ్శబ్దం ఉంటుంది. కొన్నిసార్లు నవ్వులు కూడా ఉంటాయి" అంటూ దర్శకుడు హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశారు. ఈ వీడియోలను చూస్తే, ఆమె షూటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.గతంలో కూడా పవన్ కల్యాణ్‌తో కలిసి పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నానని రాశీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆయనతో దిగిన ఒక సెల్ఫీ పంచుకుంటూ, ఈ సినిమా తనకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం అని ఆమె తెలిపారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో రాశీ 'శ్లోక' అనే ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం గతంలో ప్రకటించింది.మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల మరో కథానాయికగా నటిస్తోంది. వీరితో పాటు పార్తిబన్, కేఎస్ రవికుమార్, రాంకీ, నవాబ్ షా, గౌతమి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో హరీశ్ శంకర్‌తో 'హైపర్', 'బెంగాల్ టైగర్' వంటి చిత్రాల్లో పనిచేసిన రాశీకి, పవన్ కల్యాణ్‌తో ఇది మొదటి సినిమా కావడంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు నెలకొన్నాయి.

